బీజేపీ పదేళ్లలో చేసిందేమీ లేదు

- దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుక్కోవడమే బీజేపీ పని
- కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టాలి
- కరీంనగర్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్
- ఇల్లంతకుంటలో ప్రచారం

ఇల్లంతకుంట, మే 3 : కేంద్రంలో బీజేపీ పది సంవత్సరాలు పాలనలో చేసిందేమీలేదని, దేవుడి పేరు చెప్పుకుని ఓట్ల రాజకీయం చేస్తున్నదని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌ని గెలిపిస్తే ఐదేళ్లు ఏ గ్రామానికి రాలేదని, ఒక్క రూపాయి నిధులు తీసుకురాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడిచినా ఏ పనీ చేయలేదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రాష్ట్రాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తే రైతులు భూమికి బరువయ్యేలా పంటలు పండించుకుని సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ గద్దెనెక్కిన మరుసటి రోజు నుంచే కాళేశ్వరం నీటిని వదిలేసి ప్రాజెక్టులను పూర్తిగా నీరు లేకుండా చేసిందన్నారు. రైతులు పందేండ్లల్లో ఎంతో పంటలు పండించుకున్న వారు ఈ యాసంగిలో సాగునీరు లేక చేతికి అందే దశలో పంటలు ఎండి ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారన్నారు. మరికొందరు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి బీఆర్ఎస్ ఎంపీలు తప్పకుండా కేంద్రంలో ఉండాలని బీఆర్ఎస్ అభ్యర్థులను తప్పకుండా గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికే నీళ్లు ఇచ్చే ఇల్లంతకుంట మండలంలో ఉన్న రెండు ప్రాజెక్టులను నీళ్లు లేకుండా చేసి రైతులకు కష్టాన్ని కాంగ్రెస్ పార్టీ కలిగించిందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ, వచ్చే సంవత్సరం ఈ పరిస్థితి రాకుండా ఉండాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ప్రశ్నించే గొంతును కాపాడుకోవాలన్నారు. మండలంలో రెండు ప్రాజెక్టులు ఉండి కూడా రైతుల పంటలు ఎండి పోతున్నాయంటే కాంగ్రెస్ పార్టీ, మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అసమర్థత ఎంతుందో ప్రజలు గమనించాలన్నారు. ప్రాజెక్టులు కాళేశ్వరం జలాలతో మళ్లీ నిండు కుండలా ఉండాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ గెలువాలన్నారు. మండలంలో జరిగే ప్రచార సభకు మండల ప్రజలు భారీగా తరలి వచ్చారు. కార్యక్రమంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు జీవీ రామకృష్ణ, వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గడ్డం నాగరాజు, గెల్లు శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు తిరుపతి రెడ్డి, అనంతరెడ్డి, వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన మండల ప్రజలు

నేడు సిరిసిల్లలో కేటీఆర్ పర్యటన

రాజన్న సిరిసిల్ల, (నమస్తే తెలంగాణ) మే 3 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నేడు (శనివారం) సిరిసిల్ల పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఉదయం 6:30 గంటలకు రైతు బజార్‌లో రైతన్నలు, ప్రజలతో మాట్లాడనున్నారు. అనంతరం 7 గంటలకు గాంధీ చౌక్, పాత మార్కెట్ ఏరియాలో వ్యాపారులు, 8 గంటలకు లేబర్ అడ్డాలోని కార్మికులతో మాట్లాడనున్నారు. 8:30 నిమిషాలకు నేతన్న జంక్షన్ పాత బస్టాండ్ వద్ద టీ తాగుతూ ప్రజలతో ముచ్చటించనున్నారు. 9 గంటలకు వెంకంపేట హనుమాన్ టెంపుల్ చౌరస్తాలో 23, 29, 25, 36, 37, 38, 39 వార్డుల ప్రజలతో మాట్లాడనున్నారు. 9:30 నిమిషాలకు బీవైనగర్ జెండా గద్దె వద్ద 21, 22, 30, 31, 32, 33, 34, 35 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

NOTICE

The Marriage between Maddela Vijay Roy & Bitla Swarna Latha has been Nullified & Void on 12-03-2024 in District Family Court (VI) of Kukatpally, Hyd, Telangana, Case No: FCOP 660/2021.

Cell: 9491568486

జిల్లాలో ప్రారంభమైన హోం ఓటింగ్

కలెక్టరేట్/వేములవాడ/కోనరావుపేట, మే 3 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో హోం ఓటింగ్ శుక్రవారం ప్రారంభమైంది. జిల్లాలో ఈనెల 3 నుంచి 6 వరకు అధికారులు హోం ఓటింగ్‌కు అవకాశం కల్పించారు. ఎనభై ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం పైబడి వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసే సదుపాయాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. సిరిసిల్ల నియోజకవర్గంలో తొమ్మిది మంది దివ్యాంగులు, 51 మంది వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వేములవాడ నియోజకవర్గంలో 215 మంది దివ్యాంగులు, 62 మంది వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిరిసిల్ల గీతానగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35 మంది, వేములవాడలోని నూతన గ్రంథాలయ భవనంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 97 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్: ఓటు హక్కు వినియోగించుకుంటున్న వృద్ధురాలు

నమస్తే తెలంగాణ CLASSIFIED

NAME CHANGE

★ Muthyala Himesh Chandra Reddy, S/o. Muthyala Sripal Reddy, H.No. 10-399, Yellareddypet Proper & Mandal Rajanna Sircilla Dist. My Son Name was changed as Mutyala Sree Saketh reddy S/o. Mutyala Sripal Reddy.

NTK-311452

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

హరీశ్‌రావు సభకు ఏర్పాట్లు

చందుర్తి, మే 3 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 5న నిర్వహించనున్న హరీశ్‌రావు హాజరయ్యే బహిరంగ సభకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ కుటుంబ సమేతంగా కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్న సంగతి తెలిసిందే. మండలంలోని మల్యాల గ్రామంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. గ్రామ ప్రవేశ మార్గంలో గల మైదానంలో భారీ వేదికను ఏర్పాటు చేస్తున్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గూడూరి ప్రవీణ్ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. సుమారు పదివేల మందితో సభ జరగనుండగా ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అబ్రహం, ఏఎంసీ మాజీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు కమలాకర్, నాయకులు రమేశ్, కమలాకర్‌రావు నగేశ్ ఉన్నారు.

బీఎస్పీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

బోయినపల్లి, మే 3 : మండలంలోని స్తంభంపల్లిలో బీఎస్పీ నుంచి పలువురు నాయకులు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్తంభంపల్లిలో బీఎస్పీ నుంచి 30 మందికి పైగా బీఆర్ఎస్‌లో చేరగా మాజీ ఎంపీపీ భాగ్యలత కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జడ్పీటీసీ ఉమ ఉన్నారు.

స్తంభంపల్లిలో బీఎస్పీ నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న మాజీ ఎంపీపీ భాగ్యలత

కొనుగోలు కేంద్రం తనిఖీ

కోనరావుపేట, మే 3: కోనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో సింగిల్ విండో పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం డీసీవో జితేందర్‌రెడ్డి తనిఖీ చేశారు. తరుగు పేరిట అధిక తూకం వేస్తే చర్యలు తప్పవని నిర్వాహకులను హెచ్చరించారు. నిబంధనల ప్రకారమే ధాన్యం తూకం వేయాలని, రైతులను మోసం చేయవద్దని సూచించారు. ఏమైనా సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సెంటర్లలో వెంటవెంటనే ధాన్యం తూకం వేసి మిల్లులకు తరలించాలని సూచించారు. ఇక్కడ సీఈవో కేశవులు ఉన్నారు.

'మిస్టర్ రెడ్డి' షూటింగ్

ఎల్లారెడ్డిపేట, మే 3: మండల కేంద్రంలోని రెండో బైపాస్‌లోని పొలాల్లో 'మిస్టర్ రెడ్డి 1994' సినిమా షూటింగ్ ఫైటింగ్ సీన్ చిత్రీకరణ నేపథ్యంలో ఆ ప్రాంతంలో సందడి నెలకొన్నది. గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేటకు చెందిన వోలాద్రి వెంకట్‌రెడ్డి దర్శకత్వంలో సాయి, దీప్తి హీరో, హిరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 80 శాతం తాను పుట్టి పెరిగిన భీముని మల్లారెడ్డిపేట పరిసర ప్రాంతంలో జరిపారు. శుక్రవారం రాత్రి ఫైటింగ్ సన్నివేశాలను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తీశారు. ఇక్కడ కోడైరెక్టర్‌గా శీను, కెమెరామెన్ నాగ, ఫోకస్ పుల్లర్ చందుతో పాటు 60 మంది సాంకేతిక నిపుణులు, సిబ్బంది ఉన్నారు.

సిరిసిల్ల రూరల్: నర్సింహులపల్లెలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ ప్రచార జోరు

- ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం
- వినోద్‌కుమార్‌ను గెలిపించాలని అభ్యర్థన

జిల్లాలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

సిరిసిల్ల రూరల్, మే 3 : కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌నే భారీ మెజారిటీతో గెలిపించుకుందామని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బండి జగన్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో క్లస్టర్ వారీగా నేతలు ప్రచారం చేస్తున్నారు. కార్యక్రమాల్లో సిరిసిల్ల సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్ గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, వైస్ ఎంపీపీ అంజయ్య, పడిగెల రాజు, మాట్ల మధు, వేణుగోపాలరావు, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, బియ్యాల కొండల్‌రావు, జక్కుల రవీందర్, రాజు, శ్రీకాంత్, కురమ రాజయ్య, కుంటయ్య, అడ్డగట్ల భాస్కర్, విజయేందర్ రెడ్డి, మిట్టపల్లి జవహర్‌రెడ్డి, మంద కనకరాజుగౌడ్, గనప శివజ్యోతి, మదన్‌రెడ్డి, లింగం, డాక్టర్ రవి, కర్నె బాలయ్య, మోతె మహేశ్, తాటిపాముల శ్రీనివాస్‌గౌడ్, తదితరులున్నారు.

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు, మూలపల్లె, బాబా జీనగర్, తుర్కకాశీపల్లె, తండాలో పార్టీ నేతలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. అలాగే రగుడు, చంద్రంపేట, రాజీవ్‌నగర్, ముష్టిపల్లి, చిన్నబోనాల, పెద్దబోనాల, సర్దాపూర్‌లలో బీఆర్ఎస్ నేతలు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, పాతూరి రాజిరెడ్డి, ఒగ్గు ఉమ, రాజేశం, బుర్ర లక్ష్మి, బుర్ర మల్లికార్జున్, పోచవేణి సత్య, పోచవేణి ఎల్లయ్య, సింగిల్‌విండో చైర్మన్ జీల కిష న్‌యాదవ్, ఎరవెల్లి వెంకటరమణ రావు, బాలరాజు గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నేత లు బూర తిరుపతి, పులి శ్రీనివాస్, మేడుదుల దేవయ్య, వీరగోని శ్రీనివాస్ గౌడ్, షేక్ అలీ, కంది భాస్కర్ రెడ్డి, నర్మెట ప్రభుదాస్, గుగ్గిల్ల అజయ్‌గౌడ్ ఉన్నారు.

వేములవాడ, మే 3: వేములవాడ పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంగళ శ్రీకాంత్ గౌడ్, నాయకులు రామరావు, ప్రేమ్‌చారి, అనిల్, శేఖర్, దేవేందర్, నవీన్, నరేశ్, దిలీప్, ఫయాజ్ ఉన్నారు.

వీర్నపల్లి, మే 3 : మండలంలోని అన్ని గ్రామాల్లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. జవహర్‌నాయక్ తండా, సీతారాంనాయక్ తండాలో జడ్పీటీసీ కళావతి, ఎంపీపీ భూలా ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, ఆర్బీఎస్ మాజీ మండలాధ్యక్షుడు ఎడ్ల సాగర్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్‌నాయక్, యువజన విభాగం మండలాధ్యక్షుడు దేవరాజు, నేతలు భాస్కర్, రఫీ, అశోక్, మహిపాల్ తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంట, మే 3 : వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్ కోరారు. మండలంలోని రహీంఖాన్‌పేటలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ బిళ్ల వేణి పరశురాం, నాయకులు బుచ్చిరెడ్డి, గాదె కనకయ్య, దొంతి కనకయ్య, కముటం పరశురాం, చంద్రయ్య, ఉన్నారు.

గంభీరావుపేట, మే 3: లింగన్నపేటలో వినోద్‌కుమార్‌కు మద్దతుగా గులాబీ నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నేతలు లింగన్నగారి దయాకర్‌రావు, బిల్లా వేణుగోపాల్, తలారి అంజ య్య, గోపాల్‌రావు ఉన్నారు.

కోనరావుపేట, మే 3: కరీంనగర్ పార్లమెంట్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని మహిళా విభాగం మండలాధ్యక్షురాలు చీటి సంధ్య కోరారు. వట్టిమల్లలో గ్రామాధ్యక్షుడు వరాల మల్లేశం ఆధ్వర్యంలో వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

రుద్రంగి, మే 3: వినోద్‌కుమార్‌కు మద్దతుగా రుద్రంగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు గంగం మహేశ్, మాడిశెట్టి ఆనందం, ఉప్పులూటి గణేశ్, తలారి నర్సయ్య, దయ్యాల పెద్దులు, నరేశ్, మోహన్ ఉన్నారు.

ఉద్యమ కారుడిని గెలిపించుకుందాం

- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, మే 3: పార్లమెంటులో ఈ ప్రాంత సమస్యలపై ప్రశ్నిస్తూ మనకు అందుబాటులో ఉంటూ పనిచేసే ఉద్యమకారుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించుకుందామని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు కోరారు. మండలంలోని మల్లారెడ్డిపేటలో శుక్రవారం వినోద్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఎంపీటీసీ కమటం రాజేందర్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, హన్మాండ్లు, శెట్టి రవి, మహబూబ్ అలీ, గడ్డి హరీశ్ తదితరులున్నారు.

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలో ప్రచారం చేస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎంపీపీ మానస

వినోదన్ననే గెలిపించుకుందాం

- కరీంనగర్ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ

సిరిసిల్ల రూరల్, మే 3 : కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కరీంనగర్ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ కోరారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో ఎంపీపీ పడిగెల మానస, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్యతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కు రాజకీయాలను చేస్తున్నాయని ఆరోపించారు. అబద్ధాలు, అడ్డగోలు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్, గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. పదేళ్లు బీజేపీ కేంద్రంలో ఉన్నప్పటికీ రాష్ట్రానికి చేసింది శూన్యమన్నారు. బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధికి ఏం చేశాడని ప్రశ్నించారు. కారు గుర్తుకు ఓటేసి, వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బండి జగన్, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, అంకారపు అనిత, కోడం సంధ్యారాణి, బీఆర్ఎస్ నాయకులు పడిగెల రాజు, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణా రెడ్డి, మీరాల భాస్కర్ యాదవ్, తోకల మహేశ్, తిరుపతి, భిక్షపతి, చందు, రామాగౌడ్, నవీన్‌రెడ్డి, భానుమూర్తి, రమేశ్, అనిల్, అరవింద్, తదితరులు ఉన్నారు.

వేములవాడ : పట్టణంలో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

ఇల్లంతకుంట : రహీంఖాన్‌పేటలో ప్రచారం నిర్వహిస్తున్న వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్, నాయకులు

వేములవాడ మండలం అనుపురం గ్రామంలో జడ్పీటీసీ మ్యాకల రవి, మాజీ సర్పంచ్ వెంకటరమణ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి వినోద్ కుమార్‌ను గెలిపించాలన్నారు. మండలంలోని చెక్కపల్లి, చంద్రగిరి గ్రామాల్లో నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. చెక్కపల్లిలో మాజీ పవర్‌లూం కార్పొరేషన్ చైర్మన్ గుడూరి ప్రవీణ్ ఎన్నికల ప్రచారం చేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ రాజేశం, ముత్త మహేశ్, వెల్మ బాల్‌రెడ్డి, నాయకులున్నారు.

గంభీరావుపేట : మల్లారెడ్డిపేటలో ప్రచారం చేస్తున్న కొండూరి రవీందర్‌రావు



గంభీరావుపేట : లింగన్నపేటలో ఇంటింటా ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నేతలు

కోళ్ల వ్యాన్ ఢీకొని చిన్నారి మృతి

వేములవాడ రూరల్, మే 3: వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామానికి చెందిన సూర హర్షవర్ధన్ (6) రోడ్డు దాటుతున్న క్రమంలో కోళ్ల వ్యాన్ ఢీకొని మృతి చెందాడు. వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తెలిపిన వివరాల ప్రకారం, నాగయ్యపల్లికి చెందిన సూర రాధారాజేశం కుమారుడు హర్షవర్ధన్ గ్రామంలోని ఓ షాపుకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వేములవాడ నుంచి చందుర్తి వైపు వెళ్తున్న కోళ్ల వ్యాన్ ఢీకొన్నది. తీవ్ర గాయాలైన హర్షవర్ధన్‌ను స్థానికులు వేములవాడలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి కరీంనగర్‌కు తరలించగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. కొడుకు మృతితో తల్లితండ్రుల రోదనలు మిన్నంటాయి. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

వడదెబ్బతో మహిళ మృతి

చందుర్తి, మే 3 : చందుర్తి మండల కేంద్రం చెందిన లింగంపల్లి మొగ్గవ్వ (59) వడ దెబ్బతో మృతి చెందింది. బంధువుల కథనం ప్రకారం, మొగ్గవ్వ రెండు రోజుల క్రితం వ్యవసాయ కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చి అస్వస్థతకు గురైంది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం వాంతులు, విరేచనాలతో ఇంట్లోనే మృతి చెందినట్లు తెలిపారు.

రెండు బైక్‌లు ఢీకొని ఒకరి మృతి

ఎల్లారెడ్డిపేట, మే 3: బండలింగంపల్లి సాయిబాబా ఆలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముస్తాబాద్‌కు చెందిన శేఖర్ (52)మృతి చెందాడు. ముస్తాబాద్‌లో సామిల్ నడుపుతున్న శేఖర్ బండలింగంపల్లిలో కట్టెల బేరం చేసి తిరిగి బైక్‌పై ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఎదురుగా వచ్చిన బైక్ శేఖర్ వాహనాన్ని ఢీకొన్నది. శేఖర్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో బైక్‌పై ఉన్న వ్యక్తికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. శేఖర్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంలు, వీవీ ప్యాట్ల కేటాయింపు
- కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ పమేలా సత్పతి
- ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ

మాట్లాడుతున్న కరీంనగర్ కలెక్టర్ పామేలా సత్పతి

కలెక్టరేట్, మే 3 : పకడ్బందీగా ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు చేపడుతున్నామని కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ పమేలా సత్పతి స్పష్టం చేశారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఈవీఎంలు, వీవీ ప్యాట్స్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సెకండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియ, రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్నికల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, మానకొండూర్, చొప్పదండి, సిరిసిల్ల, వేములవాడ నియోజక వర్గాల్లోని పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ అలాట్ చేశామని తెలిపారు. మొత్తం 5,496 బ్యాలెట్ యూనిట్స్, 2,740 కంట్రోల్ యూనిట్స్, 3069 వీవీ ప్యాట్స్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా అదనంగా ఈవీఎంలను అందుబాటులో ఉంచున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా, కలెక్టర్ అనురాగ్ జయంతి, కరీంనగర్, సిరిసిల్ల అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్ బాబు, ఆయా పార్టీల నాయకులు మడుపు మోహన్, కొమురయ్య, బండ రమణారెడ్డి, నాంపల్ల